# తెలుపు - నలుపు ★

రచన :
శ్రీ టి. రామమోహన్.

క్రట్...కట్...

"అద్భుతంగా వుందయ్యా డైరక్ట్రూ కొత్త వాడివైనా జంకులేకుండా ఓకే చేశావ్!" అన్నాడు ప్రొడ్యూసరు సుబ్బారావు మెచ్చికోలగా భుజం తడుతూ.

"అంతా మీ దయ సార్" అన్నాడు కొత్త డైరెక్టర్ అతివినయంగా.

ఈ తంతు చూస్తున్న నాకు నిజంగా భలే ఆశ్చర్యమేసింది. అసలు సుబ్బారావు, నేను సినిమా తీస్తున్నాను ఫలానా రోజు ముహూర్తం అన్నప్పుడు మనిషిని చాలాదీవించేయొచ్చు అని ఎవరైనా అంటే ఆశ్చర్య పడే దానికన్న ఎక్కువగా ఆశ్చర్యపడ్డాను! అసలు వాడికి సినిమాలన్నా, అవి తీసే వారన్నా, అందులో వేషాలు వేసే వారన్నా గిట్టదు! వీళ్ళందర్నీ ఒక మైలు దూరంలో వుంచాలంటాడు. మరి ఇలాంటి సుబ్బారావు ప్రొడ్యూసరై సినిమా కూడా మొదలు పెట్టేశాడు. ఈ విషయం ఏమిటో తేల్చుకోవాలని కుతూహలంగా వున్నా అణుచుకున్నాను.

సుబ్బారావు ఠీవిగా నించొని శుభా కాంక్షలందించే వారందర్నీ చిరునవ్వుతో పలకరిస్తున్నాడు. ఇంతలో మావూరి మిత్రుడు రామకోటయ్య వచ్చి సుబ్బారావును పలకరించి వచ్చి నా ప్రక్కన నించొన్నాడు. రాగానే వాడు అడిగిన ప్రశ్న విని నాకు ఆశ్చర్యమేసింది.

సుబ్బారావు సినిమా తీయడమేంటి అని ఆశ్చర్యపడుతున్నావు కదూ?

ఈ రామకోటయ్య ఏదీ కడుపులో దాచుకోలేడు అనుమానం రావటం ఆలస్యం, అక్కడికక్కడే అడిగేస్తాడు.

"సరే అసలు విషయమేమిటో చెప్పు" అన్నాను విసుగ్గా నాకేదో అంత కుతూహలం లేనట్టు.

రామకోటయ్య చెప్పడం ప్రారంభించాడు.

"ఒకసారి ఔట్‌డోర్ షూటింగుకని మన ఊరికి ఓ సినిమా కంపెనీ వచ్చిందట-మనకు తెలిసిందేగదా సుబ్బారావు కంటె ధనవంతుడు ఎవరున్నారు ఆ ప్రాంతంలో! వీడికి సంబంధించిన కొన్ని స్థలాల్లో షూటింగు జరుపుకోడానికి, వుండటానికి అనువైన బసకోసం వీడినే ఆశ్రయించారట. వీడు మొదట్లో ససేమిరా అంగీకరించలేదట. కాని కొంతమంది పెద్దల ప్రోద్బలంతో ఒప్పుకోక తప్పింది కాదుట! నాలుగు రోజులయ్యేసరికి వీడు రోజూ షూటింగుకు హాజరు కాకడం మొదలు పెట్టాడట. ఇంతలో వీడికి అనిపించిందట సినిమా కూడా ఒక గొప్ప ఆర్టని! అన్నిరకాల సేవలూ చేసి ఈ కళకు మాత్రం ఎందుకు అన్యాయం చేయాలని అనిపించిందట. దాని ఫలితమే ఈ సినిమా. ఇవన్నీ నేను విన్న విషయాలు మాత్రమే!" అంటూ ఒక పెద్ద ఉపన్యాసం ఇచ్చాడు.

నాకెందుకో ఇదంతా నమ్మ బుద్ధికాలేదు కానీ వీలున్నపుడు సుబ్బారావే చెప్పక పోతాడా అనుకున్నాను.

తర్వాత కొన్ని నెలలకు సుబ్బారావు సినిమాకు సంబంధించిన ప్రకటన పేపర్లో చూశాను

నేను కొంత ఆఫీసు గొడవల్లో బిజీగా వుండటం వల్లనూ, వాడు నాకంటె కొంత హడావిడిగా వుండటం మూలాన ఇద్దరమూ కలుసుకోనే అవకాశం కలుగలేదు.

సినిమా రిలీజయింది, పదిరోజుల తర్వాత రామకోటయ్య కనబడి సుబ్బారావు సినిమా ఫ్లాప్ అయిందనే వార్త చెవిన వేసి చక్కాపోయాడు.

నిజంగా నాకు చాలా బాధ వేసింది. అయినా వాడికేం లక్ష్మీపుత్రుడు. కాకపోతే సినిమా ఒక కళ కదా? ఇందులో దిగాడు, వీడేమై పోతాడో అన్న అనుమానం నాకు కలగక పోలేదు. స్నేహితుడుగా ఇలాంటి సందర్భాల్లో పలకరించాలన్న ఉద్దేశ్యంతో వాడి దగ్గరికెళ్ళి రావాలనుకున్నాను. ఎంతవిచార పడుతు తున్నాడో ఏమో!

వెళ్ళేసరికి బయట వరండాలో కూర్చొని వున్నాడు. సుబ్బారావుతో పాటు ఇంకా నలుగు రైదుగురు కూర్చొని వున్నారు.

నన్ను చూడగానే "రారా, చాలా రోజుల తర్వాత దర్శనమే!" అంటూ నవ్వుతూ ఆహ్వానించారు.

ఏదో ఏడవలేక నవ్వుతున్నాడనిపించింది. కొద్ది సేపటికి అందరూ వెళ్ళిపోయారు. ఇద్దరే మిగిలాం.

"ఏరా! ఈ మధ్య ఊరెళ్ళావా?" అన్నాను సంభాషణను ఆరంభిస్తూ.


"ఊహుఁ...వెళ్ళలేదు. ఎక్కడా ఒక్క నిమిషం తీరుబడి లేదనుకో! సరే ఏం తీసుకుంటావు, కాఫీయా, కూల్ డ్రింకా?"

నాకేమీ వద్దని చెప్పి, "సినిమా విడుదల అయిందట విన్నాను...!" ఇంకా ఏదో అడగాలనుకొనేంతలో వాడే నా మాటలకు అడ్డొస్తూ-

చిరకాల మన్నిక - అతిప్రకాశవంతమైనది - నవీన పనితనము!

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.
అన్ని విధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటి ఇవ్వబడును.




: తయారుచేయువారు :

Phone No. 27468

**Novel Diamond Works**

WEST RANI STREET, :: TIRUCHIRAPALLI - 620 008.

"విడుదల కావడం అయింది. అనుకున్నంత సక్సెస్ కాలేదు. డబ్బురాకపోయినా బాధ లేదులే! మంచి పేరొచ్చింది అంతేచాలు" అన్నాడు. మళ్ళీ ఏదో గుర్తొచ్చినట్లుగా నా వైపు చూస్తూ, ఇంకో విషయం, రెండవ చిత్రాన్ని మొదలెడుతున్నాను. అందుకే ఈ హడావిడి! అన్నాడు.

వాడి కళ్ళలో దాగివున్న కొంత కాంతిని నేను కనిపెట్ట గలిగాను.

అదేమిటి ఒక సినిమా తీసి చేతులు కాల్చు కున్నావు, మరింకొకటా? అన్నాను ఆశ్చర్య పోతూ.

నాకూ సుబ్బారావుకు వున్న స్నేహం అలాం టిది. అందుకనే అంత ధైర్యంగా అడగ్గలిగాను.

సుబ్బారావు నవ్వుతూ ఒరేయ్ నీకో విష యం చెప్పాలి. అన్నాడు కొంచెం ముందుకు కుర్చీని జరుపుకొంటూ.

చెప్పు! వింటానికేగా నేనొచ్చింది! అన్నాను కొంత అసహనంగా.

నా డబ్బు సంగతి నీకు తెలియందికాదు. వ్యాపారంలో విపరీతంగా లాభాలు వచ్చాయి. ఇంతడబ్బు ఏం చేయాలో తెలియలేదు. అందుకే ఈ మార్గం. కనీసం 'బ్లాక్' పోయినా 'వైట్' మిగిలితే చాలు! అన్నాడు తన మనసులోని రహస్యాన్ని కక్కేసినట్లుగా.

ఒక్క క్షణం తీక్షణంగా వాడి కళ్ళలోకి గుచ్చి చూశాను.

"ఓహో ఇదా నీకళాసేవ. ఒరేయ్ డబ్బు లేనివాడు తిండికోసం నానా గడ్డి తిన్నా వాడి కడుపు నింపుకోలేక పోతున్నాడు. నీలాంటోళ్ళు డబ్బు ఎక్కువై దాన్ని దాచుకోవడానికి మార్గాలు దొరక్క ప్రక్క మార్గాలు వెదు క్కుంటున్నారు. నువ్వు వెదజల్లే ఈ డబ్బుతో ఎన్ని బీద కుటుంబాలు కడుపులు నింపుకోగలవు, ఎంతమంది పేదపిల్లలు చదువుకోగలరు, ఎన్ని కుటుంబాలకు ఆధారం కల్పించవచ్చు... ఊహుఁ నువ్వలా చెయ్యలేవు... చెయ్యవు నువ్వేకాదు నీలాంటోళ్ళు ఎవ్వరూ చేయరు...! బిగ్గరగా అరవాలనుకున్న నా నోరు నొక్కేసి నట్లయింది.

చివుక్కున లేచి గబగబా బయటకు వచ్చే శాను విసుగుతో.


## కావలెను

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు, మరియు బెడ్ షీట్లు ప్రఖ్యాతి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి. ఏజెంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారినుంచి, వారు మంచి లాభం పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

: తయారించువారు :

J. P. M. TEXTILES,

P. B. No. 60 : : BHAVANI - 638 301.